సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ
శుక్రవారం । 2 । జూన్ । 2023



ధ్వజ స్తంభం పునః ప్రతిష్ఠకు విరాళం

ఆత్రేయపురం: ర్యాలి ఉమా కమండలేశ్వర స్వామి ఆలయం ధ్వజ స్తంభం పునః ప్రతిష్ఠకు కొవ్వూరి వెంకట నాగరెడ్డి, అనిత దంపతులు (రావులపాలెం) రూ.లక్ష విరాళం అందజేశారు.



నిత్యాన్నదానానికి విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆలయంలో నిత్యాన్నదాన ట్రస్టుకు నూనె రామకృష్ణ, కనకదుర్గా భాయి దంపతులు(తాడేపల్లిగూడెం) గురువారం రూ.1.01 లక్షలు విరాళంగా సమర్పించారు.

గరిష్టం/కనిష్టం
42.0° / 26.0°

	గరిష్టం	కనిష్టం
రాజమహేంద్రవరం	42.0	26.5
కాకినాడ	38.5	27.8
అమలాపురం	37.0	26.0

న్యూస్‌రీల్

సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో పాల్గొన్న నాయుడు, అధ్యక్షుడు విష్ణుమూర్తి తదితరులు

అమలాపురం టౌన్‌: నూతనంగా ఏర్పడిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో సమస్యల పరిష్కారం కోసం **కృషి చేసేందుకు** జిల్లా ఐక్య పరిరక్షణ సమితిని **కొత్తగా ఏర్పాటు** చేసినట్లు ఆ సమితి గౌరవాధ్యక్షుడు **కేబీఆర్** నాయుడు తెలిపారు. స్థానిక **ప్రభుత్వ ఏరియా** ఆస్పత్రి సమీపంలో గల **తన స్వగృహంలో** గురువారం ఏర్పాటు చేసిన **విలేకర్ల సమావేశం**లో ఈ విషయాన్ని నాయుడు **వెల్లడించారు.** కోనసీమకు రైల్వే లైన్ నిర్మాణం **కోసం తమ** సమితి ప్రధానంగా కృషి చే**స్తుందని చెప్పారు.** ఇందులో భాగంగానే రాష్ట్ర **అటవీ శాఖ మంత్రి** పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని **తమ సమితి తర**పున కలిసి రైల్వే లైన్‌కు **రాష్ట్ర ప్రభుత్వ** సహకారం కోసం అభ్యర్థిం**చామన్నారు. రైల్వే** లైన్‌కు రాష్ట్ర ప్రభుత్వ **వాటాగా రావాల్సిన** నిధుల కోసం తాను ముఖ్యమంత్రి జగన్‌తో చర్చిస్తానన్నారని నాయుడు తెలిపారు. సమితి అధ్యక్షుడిగా అమలాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ నల్లా విష్ణుమూర్తిని సమావేశం ఎన్నుకుంది. సమితి ప్రతినిధులుగా మాజీ ఎంపీ ఏజేవీబీ మహేశ్వరరావు, వంటెద్దు బాబి, నల్లా పవన్‌కుమార్, యార్లగడ్డ రవీంద్ర, పత్తి దత్తుడు, డాక్టర్ దేవరపల్లి రాజేంద్రబాబు, కుడుపూడి శ్రీనివాసరావు, అయ్యల భాస్కర రావు, గుత్తాల డీన్‌బాబు వ్యవహస్తున్నారు. వీరందరూ సమావేశమై జిల్లా అభివృద్ధి పరంగా ఏఏ అంశాలపై స్పందించాలో చర్చించారు.

5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం

రామచంద్రపురం రూరల్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం జిల్లా స్థాయి కార్యక్రమం జూన్ 5న కె.గంగవరం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద నిర్వహించనున్నట్లు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సైన్స్ ఆఫీసర్ గిరజాల వెంకట సత్య సుబ్రహ్మణ్యం, జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ ప్రక్కి వీరబ్రహ్మానందం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమలకుమారి ఉత్వర్వులు జారీ చేశారన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో వివిధ పాఠశాలల నుంచి పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అనే అంశంపై సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో డ్రాయింగ్ పోటీలు, పర్యావరణ ప్రతికూల అంశాలు–మన బాధ్యతలు అనే అంశంపై క్విజ్ పోటీలు, సామాజిక, విద్యావేత్తలతో కలసి ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. జూనియర్స్ విభాగంలో ఏ యాజమాన్య పాఠశాలల నుంచైనా 6,7వ తరగతి విద్యార్థులు, సీనియర్స్ విభాగంలో ఏ యాజమాన్య పాఠశాలల నుంచైనా 8,9,10వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు.

వేడుకగా వేద సదస్యం

ఘనంగా బాలాజీ కల్యాణోత్సవాలు



సదస్యంలో పాల్గొన్న వేద పండితులు

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి వారి దివ్య తిరు కల్యాణోత్సవాల్లో భాగంగా మూడో రోజు గురువారం భక్తుల కోలాహలంతో ఆలయం సందడిగా మారింది. దేవస్థానం ప్రధానార్చకులు మద్దాలి తిరుమల శింగరాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, శ్రీవారికి సహస్ర నామార్చన, బాల భోగ నివేదన, చతుస్థానార్చనలు, వేద పారాయణ, హోమాలు, బలిహరణ, మంగళాశాసనాలు, తీర్థ ప్రసాద గోష్ఠి, సదస్యం (పండిత సన్మానం), వేద పారాయణ, నిత్య హోమం, బలిహరణ, తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సదస్యంలో భాగంగా ఉభయ గోదావరి జిల్లాల్లోని ప్రముఖ ఆలయాలు అంతర్వేది, వాడపల్లి, మురముళ్ల, భీమవరం, ఆచంట, ద్వారకా తిరుమల, మందపల్లి, దవళేశ్వరం తదితర ఆలయాల నుంచి వచ్చిన వేద పండితుల ఆధ్వర్యంలో లోక కల్యాణార్థం, జగత్ రక్షణ కోసం వేద సదస్యం కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు.

ఆకట్టుకున్న కార్యక్రమాలు

సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కళాకారులు ఆలపించిన ఆధ్యాత్మిక గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మామిడికుదురుకు చెందిన యింటి శ్రీరామ్‌కుమార్, సుజాత ఆలపించిన శ్రీఅన్నమాచార్య సంకీర్తనలు భక్తుల్ని మంత్రముగ్ధుల్ని చేశాయి. అప్పనపల్లికి చెందిన శేష శారద భక్త బృందం ఆలపించిన పురంధరదాసు కీర్తనలు అలరించాయి. కొత్తపేట కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ఈఓ దాసరి శ్రీరామవరప్రసాద రావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.



ఖరీఫ్ సాగు దమ్ములు (ఫైల్)

సాగుస్య శీఘ్రం!

- **ముందస్తు ఖరీఫ్‌కు శుభ శకునాలు**
- **కోనసీమ జిల్లాలో పంట కాలువలకు నీరు విడుదల**
- రైతుల ఖాతాలో భరోసా నిధుల జమ
- సకాలంలో నైరుతి రుతు పవనాలు
- జిల్లాలో 1.83 లక్షల ఎకరాల్లో సాగు అంచనా

సాక్షి అమలాపురం: ముందస్తు ఖరీఫ్ జిల్లా రైతులకు కలిసి వస్తోంది. సాగు పెట్టుబడి కోసం ప్రభుత్వం ఇస్తున్న 'రైతు భరోసా' నిధులు అన్నదాతల ఖాతాలలో జమయ్యాయి. డెల్టా పంట కాలువలకు నీరు విడుదలయ్యింది. ఆలస్యం అవుతాయనుకున్నా నైరుతీ రుతుపవనాలు సకాలంలో వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఇలా అన్ని శకునాలు కలిసి రావడంతో జిల్లాలో ఏడాది ఖరీఫ్ హుషారుగా ప్రారంభం కానుంది. కొత్త జిల్లా కోనసీమ పరిధిలో తూర్పు, మధ్య డెల్టా ఆయకట్టు ఉంది. జిల్లాలో 3,12,364 ఎకరాల ఆయకట్టు ఉండగా దీనిలో ఖరీఫ్ వరి



మధ్యడెల్టా కాలువలో పారుతున్న నీరు

సాగు సుమారు 1.83 లక్షల ఎకరాల్లో జరగనుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

ముందస్తుతో పలు ప్రయోజనాలు

గతంలో జూన్ 10వ తేదీ నుంచి 15వ తేదీ మధ్యలో సాగునీరు విడుదల చేసేవారు. ఇవి శివారు భూములకు చేరే సరికి జూన్ 20 అయ్యేది. దీనివల్ల ఆగస్టు నెలాఖరు వరకు నాట్లు వేసేవారు. జూన్ నెల నుంచి అక్టోబరు 10 వరకు నైరుతీ రుతుపవనాల వల్ల భారీ వర్షాలు ఉన్నా పంటకు పెద్దగా నష్టం ఉండదు. కాని అక్టోబర్ 20 నుంచి ఈశాన్య రుతుపవనాలు **మొదలైన తరువాత అల్పపీడనాలు, వాయుగుండాలు, నవంబర్ నెలలో తుపానులు వచ్చి పడుతున్నాయి. ఈ కారణంగా అక్టోబర్ 20 నుంచి నవంబర్** నెలాఖరు వరకు పంట చేతికి వస్తే దక్కడం అనేది దైవాధీనంగా మారింది. గత రెండు దశాబ్దాలుగా ప్రతీ మూడేళ్లలో రెండేళ్లు పంట నష్టపోవడం పరిపాటిగా మారింది. ఈ సమయంలో ప్రకృతి వైపరీత్యాలకు కోట్ల రూపాయల విలువైన పంట నష్టపోతున్నారు. పైగా సాగు ఆలస్యం వల్ల రెండవ పంట రబీ ఆలస్యం కావడమే కాక మూడవ పంట అపరాల సాగు లేకుండా పోతోంది. పంట నష్టాలను అధిగమించాలంటే ముందస్తు సాగు ఒకటే మార్గమని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు ఖరీఫ్‌ను ప్రోత్సహించింది. దీనివల్ల ఉత్తమ ఫలితాలు రావడంతో ఈ ఏడాది కూడా జూన్ 1కి పంట కాలువలకు నీరు విడుదల చేసింది. అక్టోబర్ 15 నాటికి కోతలు పూర్తయిన ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతుల పంట నష్టపోవడం చాలా తక్కువగా నమోదయింది. దీంతో ప్రభుత్వం ఈ ఏడాది కూడా ముందస్తు సాగుకు అనుకూలంగా పంట కాలువలకు నీరు విడుదల చేసింది.

భరోసా సొమ్ముతో పెట్టుబడికి ఢోకా లేదు

వైఎస్సార్ రైతు భరోసా– పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు రైతుల ఖాతాలో జూన్ 1వ తేదీనే జమ అయ్యాయి. కర్నూలు జిల్లా పత్తికొండలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి రైతు ఖాతాల్లో జమ చేశారు. జిల్లాలో 1,16,733 మంది రైతులకు రూ.121.29 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు. ఖరీఫ్ సాగు చేసే రైతుల పెట్టుబడికి ఈ నిధులు కొంతవరకు అక్కరకు రానున్నాయి. కోనసీమలో కౌలుదారులకు మేలు చేసేలా పది మండలాల్లోని పది గ్రామాల్లో ఈ ఏడాది ప్రయోగాత్మకంగా రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం ఇవ్వనున్నారు. కౌలుదారుల రుణ అర్హత కార్డు **లేకున్నా రుణాలివ్వడం** ద్వారా ఖరీఫ్ సాగుకు అన్ని **రకాలుగా తమ చేయూత** ఉంటోందని ప్రభుత్వం, **జిల్లా యంత్రాంగం చేతల్లో** చూపించింది. ఇలా **అన్ని శకునాలు కలిసి** రావడంతో జిల్లాలో ఖరీఫ్ **సాగు హుషారుగా అవ్వ**నుంది.

ముందస్తుతో మేలు



ఖరీఫ్ సాగును రైతులు వెంటనే **ప్రారంభించాలి.** అక్టోబర్ **చివరి నాటికి కోతలు** పూర్త**య్యేటట్టు చూసుకుంటే** పంట ప్రకృతి వైపరీ**త్యాల బారిన పడే అ**వకాశం ఉండదు. ఈ కార**ణంగా ప్రభుత్వం జూన్** 1 నాటికి కాలువలకు నీరు వదిలింది. ఆయకట్టు రైతులు ముందస్తు సాగు చేస్తారని ఆశిస్తున్నాం.

– కె.నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి

సకాలంలో నైరుతి

ఎల్‌నినో ప్రభావంతో నైరుతి ఆలస్యం అవుతుందని వాతావరణ శాఖ తొలుత అంచనా వేసింది. కానీ జూన్ 4వ తేదీ నాటి నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉందని తాజాగా ప్రకటించింది. దీనితో మన రాష్ట్రానికి కూడా వారం పది రోజుల వ్యవధిలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశముంది. మే రెండో వారంలో ఎండలు ఠారెత్తించినప్పటికీ రోహిణి సమయంలో సగటు ఉష్ణోగ్రతలు తగ్గడం విశేషం. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా గరిష్టంగా 35 నుంచి 37 డిగ్రీల మాత్రమే నమోదవుతోంది. ఈ సమయంలో నారుమడులు పోసుకోవడం పెద్దగా ఇబ్బంది ఉండదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

మానవత్వం చాటుకున్న సీఎం జగన్

- 25 ఏళ్లుగా మంచాన ఉన్న దివ్యాంగురాలికి రూ.3 లక్షల సాయం
- ఆమె స్థితిని సీఎం దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే చిట్టిబాబు



మిస్సమ్మకు రూ.3 లక్షల చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

పి.గన్నవరం: మండలంలోని పోతవరం గ్రామంలో కీళ్ల వ్యాధితో 25 ఏళ్లగా మంచానికే పరిమితమై బాధపడుతున్న దివ్యాంగురాలికి సీఎం జగన్ రూ.3 లక్షల సాయం అందించి ఆదుకున్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు.. సర్పంచ్ వడలి కొండయ్య ద్వారా దివ్యాంగురాలి పరిస్థితిని తెలుసుకుని సీఎం పర్సనల్ సెక్రటరీ ధనుంజయరెడ్డి ద్వారా జగన్‌కు వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించిన జగన్ రూ.3 లక్షలు సాయం అందించి బాధిత కుటుంబాన్ని ఆదుకున్నారు. పోతవరం గ్రామానికి చెందిన బూడిద ఏసునాయనతో మిస్సమ్మకు 1986లో వివాహం అయ్యింది. ముగ్గురు పిల్లలు పుట్టి మరణించారు. కొంతకాలం బాగానే ఉన్న మిస్సమ్మ కీళ్లతో మంచానికే పరిమితం అయ్యింది. దీంతో భర్త ఏసురాజు భార్యకు సేవలందిస్తూ, ఖాళీ సమయంలో కూలి పనికి వెళ్లి ఆమెను పోషించేవాడు. నెలనెలా ఆమెకు పెన్షన్ అందేది. మిస్సమ్మను దగ్గర ఉండి చూసుకోవాల్సిన పరిస్థితిలో ఒక్కోసారి పనికి వెళ్లే అవకాశం ఉండేది కాదు. దీంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతోంది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టిబాబు మిస్సమ్మ ఇంటికి వెళ్లారు. ఆమె స్థితిని సర్పంచ్ వడలి కొండయ్య ద్వారా తెలుసుకున్నారు. దీంతో ధనుంజయరెడ్డి ద్వారా సీఎం జగన్‌కు చిట్టిబాబు వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా జగన్ మంజూరు చేసిన రూ.3 లక్షల చెక్కును గురువారం మిస్సమ్మకు చిట్టిబాబు అందజేశారు. దీంతో ఆ కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.

రైతు సంక్షేమమే ధ్యేయం

- ఎంపీ బోస్, ఎమ్మెల్యే జగ్గిరెడ్డి
- రైతు భరోసా–పీఎం కిసాన్ కింద రూ.7,500 చొప్పున జమ
- జిల్లాలో 1,61,386 రైతు కుటుంబాలకు రూ.121.29 కోట్ల లబ్ధి
- ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.5,58,900 విడుదల

రావులపాలెం: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలు అమలు చేస్తోందని దానిలో భాగంగానే డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా–పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తోందని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా– పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఈ ఖరీఫ్ సీజన్‌లో పంట పెట్టుబడికి మొదట విడత సహాయం కింద ఒక్కొక్క రైతుకు రూ.7,500 ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



నమూనా చెక్కును రైతులకు అందజేస్తున్న ఎంపీ బోస్, ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి, కలెక్టర్ శుక్లా తదితరులు

కర్నూలు జిల్లా పత్తికొండ నుంచి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని కోనసీమ జిల్లా స్థాయిలో రావులపాలెంలోని మల్లిడి కనికిరెడ్డి కన్వెన్షన్ హాల్లో కొత్తపేట వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. తన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నమూనా చెక్కును ఎంపీ బోస్, కలెక్టర్ శుక్లా, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబులతో కలిసి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.

కౌలు రైతులకూ పంట పెట్టుబడి సాయం

ఎంపీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి రూ.13,500 చొప్పున భూ యజమానులకే కాకుండా కౌలు రైతులకు కూడా పంట పెట్టుబడికి సహాయం అందిస్తున్నామన్నారు. పంట ఇన్సూరెన్సుకు ప్రీమియం ప్రభుత్వమే అందిస్తోందన్నారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఈ పథకం కింద జిల్లాలో రైతులకు రూ.121.29 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. నియోజకవర్గాల వారీగా అమలాపురం - రూ.12.25 కోట్లు, ముమ్మిడివరం–రూ.16.78 కోట్లు, పి గన్నవరం - రూ.21.30 కోట్లు, రాజోలు -రూ.19.27 కోట్లు, కొత్తపేట - రూ.20.80 కోట్లు, మండపేట–రూ.16.56 కోట్లు, రామచంద్రపురం–రూ.14.32 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్– మే నెలలో కురిసిన అకాల వర్షాల వరి పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద జిల్లాలో 37.26 హెక్టార్లలో 76 మంది రైతులకు రూ.5,58,900 విడుదల చేసినట్టు చెప్పారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, 21 రోజుల్లో రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదవారిని లక్షాధికారులుగా చేసే విధంగా పరిపాలన చేస్తున్నారన్నారు. పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ లంచాలకు తావు లేకుండా సబ్సిడీ కింద వరి కోత మెషీన్లు, వ్యవసాయ పనిముట్లు రైతులకు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

ఆదర్శ రైతులకు సన్మానం

అనంతరం జిల్లాలో ఆదర్శంగా నిలిచిన 16 మంది రైతులను సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేకును కట్ చేసి వారికి తినిపించారు. అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, డీసీఎంఎస్ చైర్మన్ సాకా మణికుమారి, రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యుడు జిన్నూరి రామారావు (బాబి), డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు, గూడపాటి రమాదేవి, బోనం సాయిబాబు, తోరాటి సీతా మహాలక్ష్మి, ఎంపీపీలు కర్రి లక్ష్మి వెంకట నాగదేవి, కుందా అన్నపూర్ణ, మార్గాన గంగాధరరావు, తోరాటి లచ్చన్న, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు కప్పల శ్రీధర్, బొక్కా వెంకటలక్ష్మి, రావులపాలెం సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, కొత్తపేట ఆర్‌డీఓ ఎం ముక్కంటి, జేడీ కాకి నాగేశ్వరావు పాల్గొన్నారు.



జేకేసీ సూపర్ హిట్

- 'జగనన్నకు చెబుదాం' ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు పెరుగుతున్న కాల్స్
- పరిష్కారంతో అర్జీదారుల సంతృప్తి
- కాకినాడ జిల్లాకు మూడో స్థానం
- నిర్ధారించిన ఆడిట్ నివేదికలు

సాక్షిప్రతినిధి,కాకినాడ: ప్రతి ఒక్కరికీ మేలు చేయాలనే ప్రభుత్వ సంకల్పానికి జగనన్నకు చెబుదాం (జేకేసీ) మరింత తోడుగా నిలుస్తోంది. గత పాలనలో అర్జీలు ఇవ్వడమే తప్ప పరిష్కారంపై అర్జీదారునికి తదుపరి సమాచారం స్పష్టంగా తెలిసేది కాదు. ఈ విషయంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆచరణాత్మకమైన మార్పులు తీసుకువచ్చింది. ప్రతి సోమవారం జిల్లా, మండల స్థాయిలో జరిగే స్పందనలో అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంది. వివిధ ప్రాంతాల నుంచి ఇబ్బందులు పడుతూ జిల్లా కేంద్రానికి రావడం కష్టమనే భావనతో కలెక్టర్లు చొరవ తీసుకుని స్పందనను మరింత చేరువగా నియోజకవర్గ



కాకినాడ : స్పందనలో అర్జీని పరిశీలిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఏడాదిగా ఈ విధానం విజయవంతంగా అనుసరిస్తున్నారు.

స్వల్ప వ్యవధిలోనే సత్ఫలితాలు

స్పందన ఉన్నప్పటికీ అక్కడక్కడా అసంతృప్తి ఎదురవుతోంది. దీనిని సంతృప్తి స్థాయికి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భావించారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలలో ఎక్కడైనా తేడా వస్తే నేరుగా తనకే తెలియజేసేలా కార్యాచరణ రూపొందించారు. ఇందుకోసం గత నెల 9న జగనన్నకు చెబుదాం (జేకేసీ) అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవల్లో ఎదురయ్యే సమస్యలను నేరుగా 1902 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్‌చేస్తే పరిష్కరించేలా కొత్త వ్యవస్థను తీసుకువచ్చారు. ఈ వ్యవస్థ ఆశించిన దానికంటే ఎక్కువగా సత్ఫలితాలనిస్తోంది. ఈ టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్‌చేసిన వెంటనే పరిష్కారం లభిస్తుండటంతో ప్రజలు కూడా సంతృప్తి చెందుతున్నారు. గత నెల 9 నుంచి ఇప్పటి వరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జిల్లాల వారీగా వచ్చిన కాల్స్, అర్జీదారుల సంతృప్తకర స్థాయిని ఆడిట్ చేశారు. దీంతో సంతృప్త స్థాయిని గణాంకాలతో నిర్ధారించారు.

పథకాల లబ్ధికి వినతులు

జేకేసీ కాల్స్‌లో అత్యధికం పేదలందరికీ ఇళ్లు, జగనన్న వసతిదీవెన, వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ పింఛన్ కానుక వంటి వాటికి సంబంధించినవి వచ్చాయి. వీటితో పాటు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లాల్లో ఏపీఈపీడీసీఎల్ పర్యవేక్షిస్తోన్న విద్యుత్ సరఫరాలో అంతరాయాలపై కూడా ఎక్కువగా కాల్స్ వచ్చాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో ఇబ్బందులు పడుతున్నట్టు ఎక్కువ మంది వినియోగదారులు 1902కు కాల్ చేశారు. తూర్పు గోదావరి నుంచి మురుగుకాల్వల్లో సిల్ట్ తొలగింపు, డ్రైనేజీల నిర్వహణపై కాల్స్ ఎక్కువగా వచ్చాయి. ఇలా వచ్చిన కాల్స్‌కు వెనువెంటనే పరిష్కారం చూపుతుండటంతో కాలర్స్(ప్రజలు) సంతృప్తి చెందుతున్నారు. అందుకే జేకేసీకి స్వల్ప వ్యవధిలోనే విస్తృతమైన ప్రచారం లభించింది. కాల్స్ పెరుగుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు.

తాజాగా జేకేసీపై ఆడిట్

ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు వచ్చే కాల్స్ నేరుగా సీఎం డ్యాష్ బోర్డుకు వెళ్తున్నాయి. అవి తర్వాత జిల్లా స్థాయిలో కలెక్టర్ వద్దకు వస్తున్నాయి. వారు స్వయంగా పర్యవేక్షిస్తూ పరిష్కారం చూపుతున్నారు. దీంతో అర్జీదారులు నూరుశాతం సంతృప్తి చెందుతున్నారు. తాజాగా రాష్ట్ర స్థాయిలో జేకేసీపై ఆడిట్ జరిగింది. అత్యధిక కాలర్స్ (అర్జీదారులు) సంతృప్తి చెందిన జిల్లాల్లో కాకినాడ జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది.

సంతృప్త స్థాయి...


జిల్లా	కాల్స్	సంతృప్తి	శాతం
కాకినాడ	106	71	67
తూర్పుగోదావరి	89	46	52
కోనసీమ	82	42	51

జిల్లాల వారీగా వచ్చిన కాల్స్..

జిల్లా	మొత్తం	స్కీమ్స్	నాన్‌స్కీమ్	ఇతర సమస్యలు
కాకినాడ	6,086	1,569	921	3,597
తూర్పుగోదావరి	17,690	4,610	2,631	10,449
కోనసీమ	4,973	1,159	762	3,052

పట్టించుకోని సమస్యకు 'జేకేసీ'తో పరిష్కారం





మా ఇంటి ముందు డ్రైనేజీలో సిల్ట్ పూడుకుపోవయింది. దీంతో పాటు వీధిలో చెత్త పేరుకుపోయింది. ఈ సమస్యను పారిశుధ్య కార్మికులకు చాలా సార్లు చెప్పాను. , వారు పట్టించుకోలేదు. మే 16న 'జగనన్నకు చెబుదాం' టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి చెప్పాను. వెంటనే పారిశుధ్య కార్మికులు వచ్చారు. సిల్ట్‌తో పాటు రోడ్లపై చెత్తను తొలగించారు. సమస్యను పరిష్కరించారు. వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామ సమస్యలు కూడా పరిష్కరించడం అభినందనీయం.

– టి రాజశేఖర్, కోలమూరు, రాజమహేంద్రవరం రూరల్

ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

ఆత్రేయపురం: మండల పరిధిలోని వెలిచేరు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసే 30 మంది ఉపాధి కూలీలపై తేనెటీగలు దాడి చేసినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ నాగార్జున తెలిపారు. దీంతో ఫస్ట్ ఎయిడ్ నిర్వహించి ఆత్రేయపురం పీహెచ్‌సీకీ తరలించినట్లు తెలిపారు. వైద్యాధికారి వై.సుస్మిత వైద్య సేవలు అందించారు. సర్పంచ్ వేముల శ్రీనివాస్, ఎంపీటీసీ వేముల వెంకన్న బాబు, ఎంపీడీవో నాతిబుజ్జి, ఎపీడీ నాగ వర ప్రసాద్, ఏపీవో భారతీ ఉపాధి కూలీలను పరామర్శించి ఆరోగ్యం గురించి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఎవరికీ ఏవిధమైన ప్రమాదం లేదన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED - URGENTLY
❖ BIOLOGY ❖ ENGLISH ❖ SOCIAL
❖ SPO. ENG ❖ PET - INCHARGES
FRESHSERS / EXPERIENCE
FULL TIME / PART TIME
SALARY : NO LIMIT FOR DESERVING
PH : 63031 06674, 81438 42770
WHATSAPP : 94941 77300
NEAR RAJAHMUNDRY- BUS FACILITY

NARSAPUR CHRISTIAN HOSPITAL
NARSAPUR - 534 275
DOCTORS WANTED
LADY DOCTORS MD., DGO.,
with Maternity experience in Obstetrics and Gynecology Department,
MEN DOCTORS MD., (General Medicine)
or M.S., (Surgeon) required for Mission Hospital.
Candidates who can stay for minimum One Year. Partly furnished free accommodation with servant provided Salary Negotiable.
Apply with particulars to : The Director, Narsapur Christian Hospital, NARSAPUR - 534 275, W.G.Dt., A.P., Ph: 08814-274529
email : nch_narsapur@rediffmail.com

WANTED TEACHERS
We invite experienced and dedicated personnel with fluency in English to mentor our students.
High School : Trained Graduates and Post Graduates to teach English, Physical Science, Social Studies for classes from VI to X.
Primary : Trained Graduates to teach English, Hindi, Science, Social Studies for classes from U.K.G to V Std.
Pre-Primary : Trained Graduates to teach the students of Pre-KG and L.K.G.
IIT Faculty : Post Graduates & Graduates to teach IIT Physics / Chemistry for classes VI to X.
Computer Operator : Graduates with knowledge of computers & Telugu typing.
Office Assistant : Male Graduates with knowledge of computers.
Office Attender : Male candidates with Intermediate.
Interested candidates may appear for an interview on 3rd, 4th, 5th & 6th of June, (Saturday to Tuesday) between 9.00 a.m and 5.00 p.m at the venue given below:
St.PAUL'S E.M.HIGH SCHOOL
T.Nagar, Rail cum Road Bridge Down, Near Sivalayam, Rajamahendravaram. Ph: 98499 83013, 0883-2435596

ఎప్పటికో మహా ప్రసాదం

- రూ.54 కోట్లతో రత్నగిరి 'ప్రసాద్' స్కీం కొత్త డీపీఆర్
- కీలకమైన ఐదు దశలు దాటిన పథకం
- లాంఛనాలన్నీ పూర్తయినా కరుణించని కేంద్ర పర్యాటక శాఖ



అన్నవరం: టెంపుల్ టూరిజం పేరుతో దేశవ్యాప్తంగా వివిధ పుణ్యక్షేత్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న ప్రసాద్ (పిలిగ్రిమైజ్ రీజువినేషన్ అండ్ స్పిర్చ్యువల్ అగమెంటేషన్ డ్రైవ్) స్కీం అన్నవరం దేవస్థానానికి మంజూరై మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు పరిపాలనా అనుమతి రాలేదు. ఈ నిధులతో దేవస్థానంలోని అన్నదాన భవనం, వ్రత మంటపాలు తదితర అత్యవసరమైన, భక్తులకు ఉపయోగపడే నిర్మాణాలు చేపట్టాలనే అధికారుల ఆశ ఎప్పుడు నెరవేరుతుందో అర్థం కావడం లేదు. ఈ విషయమై కాకినాడ ఎంపీ వంగా గీత ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర టూరిజం శాఖా మంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిసి మరోమారు వినతి పత్రం అందజేశారు.

కేంద్ర ప్రభుత్వం వారణాసి, ఉజ్జయిని తదితర ఉత్తరాది రాష్ట్రాల పుణ్యక్షేత్రాలకు రూ.వందల కోట్లు ప్రసాద్ నిధులు కేటాయించి వాటిని నభూతో నభవిష్యతి అన్న చందంగా అభివృద్ధి చేసిన విషయం విదితమే. అదే విధంగా రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను కూడా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే శ్రీశైలం, అమరావతి పుణ్యక్షేత్రాలకు ప్రసాద్ పథకం కింద నిధులు మంజూరు అయ్యాయి. అన్నవరం దేవస్థానం ప్రతిపాదనలపై సుమారు మూడేళ్లు వివిధ దశలలో సమీక్షలు, సమావేశాల తరువాత ఈ స్కీం ద్వారా రూ.54 కోట్ల మంజూరుకు కేంద్ర టూరిజం శాఖ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఇది జరిగి ఐదు నెలలైనా ఇంకా ఆదేశాలు వెలువడలేదు.

ఐదేళ్లుగా ఎదురు తెన్నులు...

ప్రసాద్ స్కీం రెండో దశలో అన్నవరం దేవస్థానానికి నిధులు మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ల క్రితం ప్రతిపాదనలు కోరింది. దేవస్థానం రూ.96 కోట్లకు ప్రతిపాదనలు రూపొందించి రాష్ట్ర టూరిజం శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఆ తర్వాత దేవస్థానానికి అత్యంత అవసరమైన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకుని రూ.54 కోట్లకు డీపీఆర్ తయారు చేశారు. దీనిపై కేంద్ర టూరిజం శాఖ అధికారులు తుది నివేదిక రూపొందించి గతేడాది సెప్టెంబర్‌లో కేంద్ర పర్యాటక శాఖా మంత్రి కిషన్‌రెడ్డి ఆమోదానికి పంపించారు. అక్కడ పెండింగ్‌లో ఉందని అధికారులు తెలిపారు. ప్రసాద్ స్కీం మంజూరుకు ఎంపీ గీత, ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

అన్నదాన భవనం, వ్రత మంటపాల నిర్మాణం

ప్రసాద్ స్కీంలో తుది నివేదికలో రూ.30 కోట్లు వ్యయమయ్యే ప్రకాష్‌సదన్ సత్రం వెనుక మూడంతస్తుల అన్నదాన భవనం, టీటీడీ సత్రం స్థలంలో మూడంతస్తుల వ్రత మంటపం నిర్మాణాలను యథాతథంగా కొత్త డీపీఆర్‌లో ఉంచారు. కొండదిగువన డార్మెట్రీ, వనదుర్గ ఆలయం వద్ద నుంచి మొదటి ఘాట్‌రోడ్డును కలుపుతూ రింగ్ రోడ్డు, వ్రత మంటపం వద్ద నుంచి సత్యదేవుని ఆలయం వరకు భక్తులకు నడక దారి అభివృద్ధి వంటి నిర్మాణాల విషయంలో అంచనాలు కుదించనున్నారు. తొలుత ఈ పనులకు రూ. 20 కోట్ల వ్యయం అంచనా వేయగా దానిని రూ.పది కోట్లకు కుదించనున్నారు. రూ.8.5 కోట్ల వ్యయంతో కొండ దిగువన రెండు బ్లాకులుగా నిర్మించాలనుకున్న డార్మెట్రీని ఒక బ్లాక్ కే పరిమితం చేయాలని ఆలోచిస్తున్నారు. వనదుర్గ ఆలయం నుంచి మొదటి ఘాట్‌రోడ్ వరకు నిర్మించనున్న రింగ్ రోడ్డు నిర్మాణ వ్యయాన్ని కూడా కుదించే అవకాశం ఉంది. దీంతో బాటు భక్తులు క్యూలైన్‌లో అరగంట కన్నా ఎక్కువ సమయం నిలబడకుండా టీటీడీ తరహాలో కంపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేయడం, అన్నదానంలో మెకనైజ్డ్ కుకింగ్, భక్తుల కోసం బ్యాటరీ కార్లు తదితర సదుపాయాలు కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నిర్మాణాలన్నీ ప్రసాద్ స్కీం తుది నివేదిక ప్రకారం రూ.54 కోట్లతోనే చేయాలని నిర్ణయించారు.

పెరుగుతున్న నిర్మాణ వ్యయ అంచనాలు

ఐదేళ్ల క్రితం దేవస్థానం పంపించిన ప్రతిపాదనల ప్రకారం నిర్మాణాలకు రూ.54 కోట్లు అవుతుండగా ప్రస్తుతం 15 శాతం పెరిగే అవకాశం ఉంది. కేంద్రం త్వరగా ప్రసాద్ స్కీంకు పరిపాలనా అనుమతి ఇస్తే టెండర్లు పిలిచే అవకాశం ఉంటుందని దేవస్థానం అధికారులు అంటున్నారు. దేవస్థానానికి రోజురోజుకి భక్తుల సంఖ్య పెరుగుతున్నందున ఇప్పుడు ఈ నిర్మాణాలు అత్యవసరం.

టీడీపీ మేనిఫెస్టో టిష్యూ పేపర్‌లాంటిది..

మంత్రి కారుమూరి ఎద్దేవా



రాజమహేంద్రవరం సిటీ: చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో.. టిష్యూ పేపరులాంటిదని రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబును, ఆయన మేనిఫెస్టోను నమ్మే స్థితిలో లేరన్నారు. రాజమహేంద్రవరంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. వెన్నుపోటు పొడిచే వ్యక్తిగా.. మాటమీద నిలబడని, మాయ మాటలు చెప్పే వ్యక్తిగా చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు గుర్తుండిపోయారని చెప్పారు. సుజనా చౌదరికి దొంగ కంపెనీలు మాత్రమే తెలుసని, ఢిల్లీలో ఉండే ఆయనకు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కనిపించదన్నారు. కర్నూలు, శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాల్లో గురువారం నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పైలెట్ ప్రాజెక్టుగా రాగులను పంపిణీచేస్తున్నట్లు తెలిపారు. గరిష్ఠంగా 3 కేజీల బియ్యానికి బదులుగా 3 కేజీల రాగులను తీసుకోవచ్చని, ఇది రేషన్ కార్డుదారులకు ఆప్షన్ అని స్పష్టం చేశారు. రాగులు వద్దనుకుంటే బియ్యాన్ని యథావిధిగా పొందొచ్చన్నారు. రక్తహీనతను అధిగమించేలా ఉత్తరాంధ్ర జిల్లాలో నాణ్యమైన గోధుమపిండిని త్వరలో అందిస్తామని మంత్రి కారుమూరి తెలిపారు. సీఎం జగన్ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సార్టెక్స్ బియ్యాన్ని అందిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో సుమారు 1.50 లక్షల మంది రైతుల నుంచి రూ.2,763 కోట్ల విలువైన 13,53,700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు తెలిపారు. ఇప్పటివరకు రూ.1,955 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని, మిగిలిన సొమ్ము వారం రోజుల్లో జమ చేస్తామని మంత్రి కారుమూరి వివరించారు.

ముందస్తు నీటి విడుదలతో రైతన్నకు లబ్ధి

జిల్లా ఇన్‌చార్జి మంత్రి వేణుగోపాలకృష్ణ, హోంమంత్రి వనిత



స్విచ్ఆన్ చేసి డెల్టాలకు నీటిని విడుదల చేస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి వేణుగోపాలకృష్ణ. చిత్రంలో హోం మంత్రి వనిత, ఎమ్మెల్యే రాజా, కలెక్టర్ మాధవీలత తదితరులు

ధవళేశ్వరం: ముందస్తు నీటి విడుదలతో రైతులకు లబ్ధి చేకూరుతుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, హోంమంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. వ్యవసాయాన్ని దైవంగా భావించే రైతులకు మేలు చేసే ఎన్నో నిర్ణయాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాలుగేళ్ల పాలనలో చేసి వారి పక్షాన నిలిచారనివారు పేర్కొన్నారు. గురువారం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద మంత్రులు వేణుగోపాలకృష్ణ, వనిత, ఎంపీ మార్గాని భరత్‌రామ్, కలెక్టర్ మాధవీలత, ఇరిగేషన్ సీఈ ఆర్.సతీష్‌కుమార్, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు తదితరులు గోదావరి జలాలను తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాలువలకు విడుదల చేశారు. మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ గత ఏడాది జూన్ ఒకటో తేదీన నీటిని విడుదల చేయడం వలన ప్రకృతి విపత్తుల నుంచి రైతులు పంటను కాపాడుకోవడం సాధ్యమైందన్నారు. ఈ ఏడాది జూన్ 1న గోదావరి జలాలను విడుదల చేశామని పేర్కొన్నారు. గోదావరిలో అందుబాటులో ఉన్న ఎనిమిది వేల క్యూసెక్కుల నీటి నుంచి రెండు వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశామన్నారు. గతంలో సుదీర్ఘకాలం పాలించిన వ్యక్తులకు రాని ఆలోచన యువకుడైన సీఎం జగన్ ఆచరణలో చేసి చూపించారన్నారు. ఆనాటి పాలకులు రూ.86,500 కోట్ల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి కేవలం రూ.15వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. సీఎం జగన్ నాలుగేళ్లలో అవినీతికి ఆస్కారం లేకుండా రైతు భరోసాగా రూ.30,600 కోట్లు రైతుల ఖాతాలకు నగదు బదిలీ చేశారన్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వానికి ఇదే నిదర్శనమన్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని రిజర్వాయర్లు నీటితో నిండు కుండల్లా సస్యశ్యామలంగా ఉన్నాయన్నారు. గత పాలకుల సమయంలో క్షామం ఏర్పడితే నేడు జగనన్న పాలనలో రైతులకు క్షేమం కలుగుతోందని పేర్కొన్నారు. హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండగగా చేసిన ఘనత సీఎం జగనన్నకే చెల్లుతుందన్నారు. నేడు ముందస్తుగా నీటిని విడుదల చేయడం వలన సకాలంలో విత్తనాలు వేసేందుకు రైతులకు ఆస్కారం ఏర్పడిందన్నారు. ఈ దిశలో విత్తనం నుంచి విక్రయం వరకు ప్రతి అడుగులో రైతుకు అండగా భరోసాను కల్పిస్తున్నామన్నారు. సీఎం జగన్ ముందు చూపు వలనే సకాలంలో సాగు నీరు అందించడం సాధ్యమైందన్నారు. కలెక్టర్ కె మాధవీలత మాట్లాడుతూ ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో కూడిన వ్యవసాయ కమిటీలను వేశామన్నారు. ఖరీఫ్‌లో ప్రతి రైతు సకాలంలో విత్తనాలు నాటే విధంగా ప్రాంతాల వారీగా నీటి విడుదలకు అనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేశామని చెప్పారు. ఆర్బీకే స్థాయిలో సిబ్బంది ద్వారా రైతులకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తూ అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, ఇరిగేషన్ సీఈ ఆర్ సతీష్‌కుమార్, ఎస్‌ఈ జి.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్‌పర్సన్ బూరుగుపల్లి సుబ్బారావు, సభ్యులు కె.తేజ, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నవరం దేవస్థానం ఉద్యోగుల బదిలీ

అన్నవరం: స్థానిక శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నుంచి పలువురు సిబ్బందిని ద్వారకాతిరుమల, సింహాచలం, శ్రీకాళహస్తి దేవస్థానాలకు బదిలీ చేస్తూ దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ గురువారం ఆదేశాలు జారీ చేశారు. దేవస్థానంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న వి.నూకరత్నాన్ని శ్రీకాళహస్తి దేవస్థానానికి బదిలీ చేశారు. ఆమె స్థానంలో శ్రీశైలం దేవస్థానం నుంచి ఎం.నర్సింహారెడ్డిని నియమించారు. డీఈఈ ఆర్‌బీవీఎస్ సుధాకర్‌ను ద్వారకా తిరుమల దేవస్థానానికి బదిలీ చేశారు. ఏఈఈలు వైవీవీఎస్ భ్రమరాంబ ను సింహాచలం దేవస్థానానికి, లింగంపల్లి శ్రీనివాసరావును ద్వారకాతిరుమల దేవస్థానానికి బదిలీ చేశారు. సూపరింటెండెంట్లు కె.సతీష్‌ను ద్వారకా తిరుమల దేవస్థానానికి, యనమల అప్పారావు, బలువు సత్యశ్రీనివాస్, అనకాపల్లి ప్రసాద్, పి.వెంకటరమణను సింహాచలం దేవస్థానాలకు బదిలీ చేశారు. సీనియర్ అసిస్టెంట్లు పసుపులేటి రమేష్‌బాబును సింహాచలం, కంచిభట్ల రాంబాబును ద్వారకా తిరుమల దేవస్థానానికి బదిలీ చేశారు. జూనియర్ అసిస్టెంట్లు కె.రమేష్ బాబు, ఎస్.సందీప్‌గౌడ్‌లను సింహాచలం దేవస్థానానికి బదిలీ చేశారు.

150 సీట్లతో మెడికల్ కళాశాల

- ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రారంభం
- సీఎం జగన్ ధృఢ సంకల్పంతోనే సాధ్యం
- మంత్రులు వేణు, వనిత

ధవళేశ్వరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని, జిల్లాలో ఈ విద్యా సంవత్సరం నుంచే 150 మెడికల్ సీట్లతో వైద్య కళాశాల అందుబాటులోకి రావడం ఇందుకు నిదర్శనమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచారం, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి సీహెచ్ వేణుగోపాలకృష్ణ, హోం మంత్రి, ప్రకృతి విపత్తుల శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది నుంచే 150 సీట్లతో బోధనాసుపత్రికి జాతీయ మెడికల్ కమిషన్ లెటర్ ఆఫ్ ఇంటెంట్ మే 30న జారీ చేసిందన్నారు. ఈ మేరకు 2023 -24 నుంచి 150 మెడికల్ సీట్లు అందుబాటులో రానున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రంలో నూతనంగా 16 జిల్లాల పరిధిలో ప్రభుత్వ బోధనాసుపత్రుల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో మొత్తం 28 మెడికల్ కాలేజీలు అందుబాటులోకి రానుండటం జగనన్న వల్లే సాధ్యమైందని తెలిపారు.

దశలవారీగా అభివృద్ధి పనులు

హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ జిల్లాలో దశలవారీగా ఎన్నో అభివృద్ధి పనులు చేయడం, ప్రతిష్ఠాత్మక ఇన్‌స్టిట్యూట్లు, సంస్థలు రావడం సీఎం జగన్ వల్లనే సాధ్యమైందన్నారు. సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యం కోసం సీఎం జగన్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ అనుమతులు రావడానికి కృషి చేసిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త జిల్లా ఏర్పడిన తర్వాత ఎన్నో సవాళ్లను ఎదుర్కొని పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి పనులు చేశామన్నారు. వైద్య కళాశాల అనుమతి కోసం కృషి చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు, ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఆర్.రమేష్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావును కలెక్టర్ అభినందించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రమేష్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి 150 మెడికల్ సీట్లతో 2023 ఆగస్టు నుంచి తొలిబ్యాచ్ విద్యార్థులతో వైద్య కళాశాల కార్యకలాపాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

కెనాల్ రోడ్డులో ఆర్టీసీ బస్సులు ఢీ

- నలుగురికి తీవ్ర గాయాలు
- పలువురికి స్వల్ప గాయాలు
- రెండు బస్సుల్లో 102 మంది వరకు ప్రయాణికులు



అనపర్తి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భీమరాజు



కెనాల్ రోడ్డులో ఢీకొన్న ఆర్టీసీ బస్సులు

మండపేట: మండలంలోని జెడ్.మేడపాడు వంతెన సమీపంలోని కెనాల్ రోడ్డులో రెండు ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా పలువురికి స్వల్పగాయాలయ్యాయి. ప్రమాద సమయంలో రెండు బస్సుల్లో 102 మంది వరకు ప్రయాణికులు ఉన్నారు. స్థానికులు, ప్రయాణికులు తెలిపిన వివరాల మేరకు.. గురువారం సాయంత్రం కాకినాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కాకినాడ నుంచి రాజమహేంద్రవరంనకు 57 మంది ప్రయాణికులతో వెళుతుండగా, రాజమహేంద్రవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 45 మంది ప్రయాణీకులతో రాజమహేంద్రవరం నుంచి కాకినాడ వస్తోంది. జెడ్.మేడపాడు వంతెన సమీపంలోని పెట్రోల్‌బంకు సమీపంలోకి వచ్చేసరికి రోడ్డుపై గోతులను తప్పించే క్రమంలో రెండు బస్సులు ఢీకొన్నాయి. బస్సు ముందు భాగాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో కాకినాడ డిపోకు చెందిన మహిళా కండక్టర్ రాజేశ్వరితో పాటు అనపర్తి సావరంనకు చెందిన రిటైర్డ్ పోస్టల్ ఉద్యోగి పి.భీమరాజు, ధవళేశ్వరంనకు చెందిన వృద్ధురాలు ఎం.సన్యాసమ్మకు గాయాలయ్యాయి. భీమరాజు ముందు అద్దంలోంచి బయటకు పడిపోయినట్టు ప్రయాణికులు తెలిపారు. మరొక వ్యక్తికి గాయాలు కాగా ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లిపోయినట్టు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో అనపర్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం భీమరాజును మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పలువురు ప్రయాణికులు స్వల్పంగా గాయపడినట్టు స్థానికులు తెలిపారు. సంఘటన సమయానికి పెట్రోల్‌బంకు వద్ద ఉన్న వైఎస్సార్ సీపీ జెడ్.మేడపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు తోరం శ్రీనివాస్, బంకులోని సిబ్బంది, చుట్టుపక్కల వారు, దారిన వెళ్లేవారు వచ్చి గాయపడిన వారికి సహాయక చర్యలు అందించారు. రాజమహేంద్రవరం డిపో మేనేజర్ షేక్ షబ్బం, అసిస్టెంట్ మేనేజర్ అజయ్‌బాబు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. రోడ్డు ప్రమాదంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగగా మండపేట రూరల్ పోలీసులు సకాలంలో స్పందించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

SITE FOR SALE
■ అమలాపురం నల్ల వంతెన దిగువన వృషభం ప్రక్క దారిలో 5 సెంట్లు మరియు స్వర్ణ వాటర్ ప్లాంట్ వెనుక ఈస్ట్ ఫేసింగ్ 4 సెంట్లు స్థలం అమ్మకం. ✆: 90000 56776, 86865 57113 [R-1180816]

Services
■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆: 73966 71666 S [R-5891]

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521 [B-2401]
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781976]

Wanted
■ కువైట్ ఫుడ్ డెలివరి L&H డ్రైవర్స్ సేల్స్‌మెన్ దుబాయ్ కంపెని హెల్పర్, ఉమెన్ రెస్టారెంట్, పాస్‌పోర్టు తప్పనిసరి LIC:B-0473/mum/PART/1000±/5/8502/2009. ✆ :94945 60315 [R-1199254]
■ పెద్దాపురం సమీపంలో ప్రముఖ కంపెని నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, X ఆర్మీ సర్వీస్ మెన్ కావలెను. జీతం : 13K to 24K ఫ్రీ వసతి కలదు. ✆ : 81212 25906 [R-1199359]
■ ప॥గో॥జిల్లా క్లాత్ షోరూమ్‌లో శారీస్ సెక్షన్‌లో పనిచేయుటకు 10 సం॥లు అనుభవజ్ఞులైన సూపర్ వైజర్స్, షాపు మేనేజ్‌మెంట్ చేయడానికి స్టాఫ్ కావలెను. సంప్ర: 98855 91188 [P-407]
■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించే అవకాశం. వివరాలకై 9000408325 [G-786389]
■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం॥ 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786383]
■ మద్రాసులో ముఖ్యంగా పెద్దవారిని చూసుకుంటూ ఇంటిపని, వంటపని చేయుటకు ఆడపనిమనిషి అర్జెంటుగా కావలెను. ✆ : 76609 16088 [R-1199256]
■ Experienced, Qualified Teachers to teach Telugu, English, Maths, NS, PS, Sadhana High School, Tilak St., Kakinada ✆ : 98482 26333 [R-55]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221307]
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్ నర్సులు, వంటవారు, RMP. Dr. Q.5th- డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7995984445 [HA-231]
■ శ్రీ సాయిరాం హోమ్‌కేర్ Hyd లో శ్రీమంతుల ఇండ్లలో ఇంటిపని వంటపని, వృద్ధులను, చిన్న పిల్లలను చూసుకొనుటకు స్త్రీ/పు. కావలెను. జీతం: 18000/- ఏజెంట్ కమీషన్ 1K. ఫోన్ : 9666001826, 9666001827 [H-781432]
■ రాజమండ్రి, అనపర్తి, అమలాపురం, మురారిల్లో ప్ర॥ కం, ATM's, చెక్ పోస్ట్స్ నందు సెక్యూరిటీగార్డ్సు, సూపర్‌వైజర్స్ కావలెను.జీ॥ 10 వేలు to 15 వేలు రూం + భో, రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, రాజమండ్రి. ✆ : 93922 69369 & 93979 10369 [R-10]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
డి.నెం.2-26-1, 50 బిల్డింగ్స్ సెంటర్, వార్డు నెం.5, శ్రీనగర్, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా-533003. ఫోన్: 0884-2366727

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం, కాకినాడ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 22-06-2023న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: తేది.22-06-2023, ఉ॥ 10.30 గం.లకు
ధరావత్తు మరియు బిడ్లు సమర్పించుటకు ఆఖరి తేది: 20.06.2023, సాయంత్రం 4.00 గం.ల లోపు

కెనరా బ్యాంక్, కాకినాడ గాంధీనగర్ టి.ఇ.ఎస్. బ్రాంచ్ (13259), ఫోన్: 9440905122

1. ఋణగ్రహీత(లు): 1. మెస్సర్స్ వినాయక స్టీల్స్, 2. శ్రీ చిట్టూరి కోటేశ్వరరావు (మేనేజింగ్ పార్టనర్), 3. ఏడిదాసుల సత్తిబాబు, తండ్రి: లేటు దేవయ్య మరియు హామీదారు: శ్రీమతి చిట్టూరి అనంత లక్ష్మి & లేటు చిట్టూరి అనంత లక్ష్మి యొక్క చట్టబద్ధమైన వారసులు.
బకాయి మొత్తం: తేది.30.04.2023 నాటికి రూ. 34,03,565.43/- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు: ఆస్తి యజమాని/తనఖాదారుని పేరు: శ్రీమతి చిట్టూరి అనంత లక్ష్మి, భర్త: కోటేశ్వరరావు: తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం సబ్-రిజిస్ట్రీ, సర్పవరం గ్రామ పంచాయితీ ఏరియా, సర్పవరం గ్రామం, సర్వే నెం.35 నందు మొత్తం 240.39 చ॥గజాలలో సుమారు 185.08 చ॥గజాల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: కొంత భాగం కొండపల్లి శ్రీను స్థలం, కొంత భాగం గినిజాల కరుణబాబు అమ్మిన ఆస్తి మరియు కొంత భాగం దారి, పడమర: రామేశ్వరపు రంగనాయకులు స్థలం, ఉత్తరం: పిట్టా అప్పారావు స్థలాలు, దక్షిణం: వెల్ల సత్య ప్రసాద్ మరియు ఇతరుల స్థలం.
రిజర్వుధర: రూ. 19,80,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,98,000/-

కెనరా బ్యాంక్, కాకినాడ వాకలపూడి బ్రాంచ్ (13258), ఫోన్: 9440905121

2. ఋణగ్రహీత(లు): (1). శ్రీమతి వాసంశెట్టి వరలక్ష్మి, భర్త: వి సూర్యనారాయణ, (2). శ్రీ వాసంశెట్టి సూర్యనారాయణ, తండ్రి: వి రాంబాబు మరియు హామీదారు(లు): (1). శ్రీ జె వేణుగోపాల్, తండ్రి: జె అప్పారావు, (2). శ్రీ పితాని శ్రీనివాస్, తండ్రి: నాగభూషణం.
బకాయి మొత్తం: తేది.30.04.2023 నాటికి రూ. 35,19,649.23/- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ఆస్తి యజమాని/తనఖాదారుని పేరు: శ్రీ వాసంశెట్టి సూర్యనారాయణ: కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, వార్డు నెం.13, సర్వే నెం. 255/1, ఎమ్ సి నెం.83/85, డి.నెం.18-4-9 కలిగిన 244 చ॥గజాల విస్తీర్ణంలోని 3 పోర్షన్లు కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన తోటపేటలోని ఖాళీ స్థలం - 58 అ॥లు, పడమర: వి సూర్యనారాయణకు చెందిన వాసంశెట్టి సూరమ్మ ఆస్తి - 44 అ॥లు, ఉత్తరం: వాసంశెట్టి మసీసు ఇల్లు - 43 అ॥లు, దక్షిణం: రాజవీధి - 43 అ॥లు.
రిజర్వుధర: రూ. 45,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 4,50,000/-

3. ఋణగ్రహీత(లు): 1. మెస్సర్స్ షిర్డీసాయి రోవర్స్ స్పోర్ట్స్ అండ్ జనరల్స్ తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ శివానంద విన్నకోట, 2. శ్రీ శివానంద విన్నకోట మరియు హామీదారు: విన్నకోట దుర్గాభవాని మహాలక్ష్మి.
బకాయి మొత్తం: తేది. 30.04.2023 నాటికి రూ. 8,78,518.27/- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు: ఆస్తి యజమాని/తనఖాదారుని పేరు: శ్రీ విన్నకోట శివానంద్ తూర్పు గోదావరి జిల్లా, పూర్వము కాకినాడ సబ్-రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్-రిజిస్ట్రీ, కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట గ్రామపంచాయితీ, రమణయ్యపేట గ్రామము, సర్వే నెం.290/1 నందు భూమిని ఇంటి స్థలములుగా మార్పుగా అందులో డి.నెం.10-598/1 మరియు 10-598/బి కలిగిన 129½ చ॥గ॥ విస్తీర్ణమునకు సంబంధించిన అన్ని వినియోగ, నీటిమార్గాలు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు ఈ దిగువ కొలతలు మరియు హద్దులలో: తూర్పు: బుద్ధవారపు సూర్యనారాయణమూర్తి మరియు ఇతరులకు చెందిన స్థలము 37 అ॥; పడమర : 37 అ॥ 15 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: హామీదారుని యొక్క మిగిలిన స్థలము 31.6 అ॥; ఉత్తరం : ఎ.పి.యస్.పి. రోడ్డు 31.6 అ॥.
రిజర్వుధర రూ. 45,00,000/- | ధరావత్తు సొమ్ము రూ. 4,50,000/-

కెనరా బ్యాంక్, డెయిరీ ఫామ్ సెంటర్ బ్రాంచ్ (13262), ఫోన్: 7382616749

4. ఋణగ్రహీత(లు): శ్రీమతి ఆవాల మంగా గౌరీ, భర్త: ఎ. మూర్తి మరియు హామీదారు: శ్రీ ఆవాల మూర్తి, తండ్రి: ఎ అప్పారావు.
బకాయి మొత్తం: తేది. 30.04.2023 నాటికి రూ. 17,23,701.13 /- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ఆస్తి యజమాని/తనఖాదారుని పేరు: శ్రీమతి ఆవాల మంగా గౌరి: తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ సబ్-రిజిస్ట్రీ, కాకినాడ మండలం, రమణయ్యపేట గ్రామపంచాయితీ, రమణయ్యపేట గ్రామము, ఎస్.నెం. 27, డి.నెం.1-422/16 నందు, మొత్తం 0-04 1/3 సెంట్లలో దక్షిణం వైపుగా 81-76 చ॥గ॥ మరియు అందులోని ఆర్.సి.సి. గ్రౌండ్ మరియు 1వ అంతస్తు కలిగిన రెసిడెన్షియల్ బిల్డింగ్. ఐటమ్ నెం.1: 56-88 చ॥గ॥ స్థలానికి హద్దులు: తూర్పు: 16.0 అ॥ లేదా 4.87 మీ॥: ఐటమ్ నెం.2 భాగం మరియు ఇతరుల స్థలం, పడమర: 16.0 అ॥ లేదా 4.87 మీ॥: 16 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: 32.0 అ॥ లేదా 09.75 మీ॥: ఇతరులకు అమ్మిన స్థలం, దక్షిణం: 32.06 అ॥ లేదా 09.75 మీ॥: ఎ.పి.ఎస్.పి. స్థలం. ఐటమ్ నెం-2: 24-88 చ॥గ॥ స్థలానికి హద్దులు: తూర్పు: 08.0 అ॥ లేదా 02.43 మీ॥ కె. శారదాదేవి యొక్క స్థలం, పడమర: 08.0 అ॥ లేదా 042.43 మీ॥: ఐటమ్ నెం.1, ఉత్తరం: 28.0 అ॥ లేదా 08.53 మీ॥: ఇతరులకు అమ్మిన స్థలం, దక్షిణం: 28.06 అ॥ లేదా 08.53 మీ॥ ఎ.పి.ఎస్.పి. స్థలం.
రిజర్వుధర: రూ. 14,60,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,46,000/-

5. ఋణగ్రహీత(లు): శ్రీ కంకటాల దత్తు సందీప్, తండ్రి: నాగ వెంకట బుచ్చిరామయ్య మరియు హామీదారు: శ్రీ కంకటాల పట్టాభి రామయ్య, తండ్రి: కె. నాగేశ్వరరావు. బకాయి మొత్తం: తేది.30.04.2023 నాటికి రూ. 20,85,840.90/- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు: ఆస్తి యజమాని/తనఖాదారుని పేరు: శ్రీ కంకటాల దత్తు సందీప్: తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ సబ్-రిజిస్ట్రీ, తూరంగి గ్రామం, తూరంగి గ్రామపంచాయితీ, ఎస్.నెం. 218/2 నందు ఎ. 2.19 సెంట్లు మరియు ఎస్.నెం. 218/4 నందు ఎ. 0.17 సెంట్లు కలిపి మొత్తం ఎ. 2-36 సెంట్లలో, ఫ్లాట్ నెం. 29 నందు 118.05 చ॥గ॥, ఫ్లాట్ నెం. 30 నందు 118.05 చ॥గ॥, ఫ్లాట్ నెం. 31 నందు 105.55 చ॥గ॥, ఫ్లాట్ నెం. 32 నందు ఉత్తరం వైపు 29-44 చ॥గ॥ కలుపుకొని స్థలం మొత్తం విస్తీర్ణం 680.80 చ॥గ॥. ఫ్లాట్ నెం. 29 నందు 118.05 చ॥గ॥ స్థలానికి హద్దులు: తూర్పు: 20 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 37 లో స్థలం, ఉత్తరం: ఫ్లాట్ నెం. 28లో స్థలం, దక్షిణం: ఫ్లాట్ నెం. 30 లో స్థలం. ఫ్లాట్ నెం. 30 నందు 118.05 చ॥గ॥ స్థలానికి హద్దులు: తూర్పు: 20 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 36 లో స్థలం, ఉత్తరం: ఫ్లాట్ నెం. 29 లో స్థలం, దక్షిణం: ఫ్లాట్ నెం. 31 లో స్థలం ఫ్లాట్ నెం. 31 నందు 105.55 చ॥గ॥ స్థలానికి హద్దులు: తూర్పు: 20 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 35 లో స్థలం, ఉత్తరం: ఫ్లాట్ నెం. 30 లో స్థలం, దక్షిణం: ఫ్లాట్ నెం. 32 లో స్థలం. ఫ్లాట్ నెం. 32 నందు 29.44 చ॥గ॥ స్థలానికి హద్దులు: తూర్పు: 20 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 34 లో స్థలం, ఉత్తరం: ఫ్లాట్ నెం. 31 లో స్థలం, దక్షిణం: ఈ ఫ్లాట్‌లో మిగతా స్థలం.
రిజర్వుధర: రూ. 30,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 3,00,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, కాకినాడ ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఇ-వేలం విధానం మరియు నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.
తేది: 23/05/2023, ప్రదేశం: కాకినాడ ప్రాంతీయ కార్యాలయం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్